5

# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

సంపుటి - 1 సంచిక - 358 మంగళవారం 11 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితం

**తక్కువ ధరకే ఇసుక దక్కేలా చర్యలు**

**ఇసుక రీచ్‌లపై నిఘా పెంచాలి**





## అధికారులను ఆదేశించిన సిఎం

హైదరాబాద్,ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన ఆయన.. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే.



# పరీక్షలే సర్వస్వం కాదు..

## మనం రోబోలం కూడా కాదు

**పరీక్షలను ఎదుర్కొనేలా ముందుకు సాగాలి**

**బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ద పెట్టాలి**

**తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు**

**పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,:ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు.

# పది నెలల సమయం సరిపోదా?

**ఫిరాయింపు ఎంఎల్ఎలఅనర్హతపై నిర్ణయం తీసుకోవడానికి ఇంకెంతగడువు కావాలి?**

**అసెంబ్లీ స్పీకర్ తరఫులాయర్‌పై సుప్రీంకోర్టుసీరియస్**

**ప్రజాస్వామ్యంలోరాజకీయ పార్టీ హక్కులకు భంగంకలగరాదని వ్యాఖ్య**

హైదరాబాద్ ::ఫిబ్రవరి :10 జర్నలిస్టు జర్నీ న్యూస్:
బిఆర్ఎస్ ఎంఎల్ఎల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా స్పీకర్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీని మరోసారి సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని, ఇంకెంత గడు వు కావాలని మరోసారి కీలక వ్యాఖ్యలు చే సింది. అందుకు స్పీకర్ తరపు న్యాయవా ది స్పందిస్తూ తమ నిర్ణయాన్ని తెలిపేందు కు మరో నాలుగైదు రోజుల సమయం ఇ వ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో కేసులో తదుపరి విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది.

మిగతా 2లో...



# దోషులను కఠినంగా శిక్షిస్తాం

## రంగరాజన్‌కు సిఎం రేవంత్ పరామర్శ

**దాడికి పాల్పడ్డ వారిపై చర్యలకు ఆదేశం**

**ప్రధాన నిందితుడు సహా ఆరుగురి అరెస్ట్**

**వివరాలు వెల్లడించిన డిసిపి శ్రీనివాస్**



హైదరాబాద్,:ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):
మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. మిగతా 2లో...

# క్రిమినల్ కేసులు ఉంటే ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు?

**కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు**

**ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై దాఖలైన పిటిషన్‌లో నోటీసులు**

**క్రిమినల్ కేసులు ఉంటే ఉద్యోగంలో చేరేందుకు అనర్హులని పేర్కొన్న సుప్రీంకోర్టు**

**ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు అవుతారని ప్రశ్న**



2లో

# ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్లు

**కరీంనగర్ గ్రాడ్యుయేట్‌ఎంఎల్‌సి స్థానానికివెల్లువెత్తిన నామినేషన్లు**

**నేడు నామినేషన్లపరిశీలన**

**పట్టభద్రుల స్థానానికే కాంగ్రెస్‌పరిమితం**

**మూడుస్థానాల్లో బరిలోకి దిగినబిజెపి**

**పోటీకిదూరంగా బిఆర్ఎస్**



హైదరాబాద్:ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):రాష్ట్రంలో రెండు ఉపాధ్యా య, ఒక గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి స్థానాల ఎన్నికలకు నా మినేషన్ల ఘట్టం ముగిసింది. మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నిక కు నామినేషన్లు వెల్లువెత్తాయి. ఇప్పటివరకు 100మంది అభ్యర్థులు 192సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. మిగతాది 2లో...



# ట్రంప్ బాటలో...

## అక్రమ వలసదారులపై యూకే ఉక్కుపాదం

అక్రమ వలసలకు ముగింపు పలుకుతామన్న యూకే ప్రధాని

యూకేలో చాలా మంది అక్రమంగా పనిచేస్తున్నారని వ్యాఖ్య

2లో.



# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

**అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం**


**- రైతుల భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు**

**బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్ విమర్శలు**




నారాయణపేట,:ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతాది 2లో...

# మరో ఐదు రాష్ట్రాలకు అటల్ జల్ పథకం



నీటి ఎద్దడిని, భూగర్భ జలాలు తరిగిపోతున్న సమస్యను ఎదుర్కొంటున్న మరో ఐదు రాష్ట్రాలకు అటల్ భూజల్ యోజనను విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది.

మిగతాది 2లో...

# పరీక్షలే సర్వస్వం కాదు..మనం రోబోలం కూడా కాదు

(మొదటి పేజీ తరువాయి)

మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఢిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

# పది నెలల సమయం సరిపోదా?

(మొదటి పేజీ తరువాయి)

అంతకుముందు వాదనల సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఒక పార్టీ హక్కులకు భంగం కలగనివ్వరాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీల హక్కులకు భంగం కలగనివ్వరాదు.

శాస న, కార్యనిర్వాహక వ్యవస్థల పట్ల మాకు గౌరవం ఉంది. అయితే, దాని అర్థం పార్లమెంట్ తెచ్చిన చట్టానికే భంగం కలిగేలా వ్యవహరించనివ్వాలని కాదని బెంచ్ వ్యా ఖ్యానించింది. దానంనాగేందర్, కడియం శ్రీహరి, తెల్ల వెంకటరావు సహా ఇతర ఫిరాయింపు ఎంఎల్‌ఎలపై దాఖలైన అనర్హత పి టిషన్లతో కలిపి సోమవారం కేసు విచారణ జరిగింది. జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ వి నోద్ చంద్రన్ ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. స్పీకర్ తరపున ము కుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎంఎల్‌ఎ లపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది.

ఎంఎల్‌ఎ పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్‌రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎంఎల్‌ఎలపై పిటిషన్ వేయగా, మరో ఏడుగురి పేర్లను జత చేసి కెటిఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది. అసెంబ్లీ కార్యదర్శి కూడా కేసు విచారణకు హాజరయ్యారు. విచారణ సందర్భంగా ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు బిఆర్‌ఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. రీజన్‌బుల్ టైం అంటే మూడు నెలలే అని వాదించారు. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

# దోషులను కఠినంగా శిక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. మరోవైపు.. చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో వివరించారు. ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవరెడ్డిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, తన సంస్థలో హిందువులను చేర్పించాలంటూ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ దాడి చేసిందని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. 'ఈ ఉదయం ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాం. నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందినవారు. ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నాం. తమకు ఆర్థికంగా సాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించాలని రంగరాజన్‌ను డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించడంతో ఆయనపై దాడి చేశారని డీసీపీ వివరించారు. '2022లో వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం'ను స్థాపించాడు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేశాడు. రామరాజ్యంలో చేరితే రూ.20వేలు జీతం ఇస్తానని చెప్పాడు. తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించాడు.రామరాజ్యంలో చేరిన వారిని యూనిఫామ్ కుట్టించుకోమన్నాడు. ఈ నెల 6న అందరూ యాప్రాల్‌లో కలిశారు. రామరాజ్యం బ్యానర్‌తో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. వాటితో సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఈ నెల 7న మూడు వాహనాల్లో వీరరాఘవరెడ్డి అనుచరులు 25మంది నల్ల దుస్తుల్లో చిలుకూరు వచ్చి రంగరాజన్‌పై దాడి చేశాడు. ప్రస్తుతం మణికొండలో ఉంటున్న వీరరాఘవరెడ్డి స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కొప్పవరం' అని డీసీపీ తెలిపారు.

# శవ పరీక్షల కేంద్ర నిర్వహణ పటిష్టంగా జరగాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో శవ పరీక్షల కేంద్ర నిర్వహణ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో శవ పరీక్షల కేంద్ర నిర్వహణపై జరిగిన సమావేశంలో కలెక్టర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శవాల పోస్టుమార్టం సకాలంలో జరిగి గౌరవంగా పంపేలా ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెడికల్, ఫోరెన్సిక్, మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయంతోపోస్టుమార్టం త్వరితంగా నిర్వహించాలన్నారు. మార్చురీకు వెంటనే మంచినీటి పైప్ లైన్ వేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మార్చురీలో సీసీ కెమెరా ఆడియో రికార్డింగ్ తో సహా ఏర్పాటు చేయాలని, తక్షణమే ఆటో మోడ్ లో జనరేటర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎంజీఎం సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అనాథ శవాలను న్యాయబద్ధంగా 72 గంటల్లో పంచనామా చేసి ఖననం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తగినంత సెక్యూరిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారిని ఆదేశించారు. శవాలపై కప్పుటకు అవసరమైన తెల్ల వస్త్రాన్ని, బాక్సులు తదితర వాటిని సమకూర్చాలని ఆదేశించారు. నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా అధికారులు ఆకస్మికంగా మార్చురీను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, ఆర్ఎంఓ శ్రీనివాస్, ఫోరెన్సిక్ ప్రొఫెసర్ లక్ష్మణరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఎస్ఐ సాంబయ్య, డిఈ రంగారావు, తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్లు

కాగా, మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ -కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 18, వరంగల్ -ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్‌సికి 38 నామినేషన్లు సోమవారం దాఖలయ్యాయి. ఈ మూడు ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల 3న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయింది. సోమవారం ముగిసింది. అయితే సోమవారం చివరి రోజు కావడంతో మూడు స్థానాలకు ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం(ఫిబ్రవరి 11) నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహారణకు 13వ తేదీ వరకు గడువు ఉంది. ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.

రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి స్థానాలకు రాజకీయ పార్టీలు, ఉపాధ్యాయ సంఘాల తరపున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికే పరిమితం కాగా, బిజెపి మూడు స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించింది. అయితే బిఆర్‌ఎస్ మాత్రం ఈ ఎన్నికలకు దూరంగా ఉంది. కరీంనగర్ మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎంఎల్‌సి అభ్యర్థిగా.. అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఊటుకూరి నరేందర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తరపున సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అలాగే బిజెపి పార్టీ మూడు ఎంఎల్‌సి స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి అభ్యర్థిగా నరోత్తమ్ రెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థిగా మల్క కొమరయ్య, కరీంనగర్, నిజామాబాద్,ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా అంజిరెడ్డి బిజెపి అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే ప్రధాన ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థులందరూ నామినేషన్లు వేశారు.

# క్రిమినల్ కేసులు ఉంటే ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు?

ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):
ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈరోజు విచారణ జరిపింది.42 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయంటూ అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా నివేదికను సమర్పించారు. ఈ నివేదికలో పలు కీలక అంశాలను పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు.ఈ నివేదికను సుప్రీంకోర్టు పరిశీలించింది. క్రిమినల్ కేసులు ఉంటే ఉద్యోగంలో చేరేందుకు అనర్హులని, అలాంటిది ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు అవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలను కొన్ని రాష్ట్రాలు అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. అనంతరం కేంద్రానికి, ఈసీకి నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను వాయిదా వేసింది.

# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, 'రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్టాన్ని 'దుర్యోధనుడు'గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# ట్రంప్ బాటలో...

అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసింది. యూఎస్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానంలో తొలి విడతలో 104 మంది భారతీయులను వెనక్కి పంపించారు. ఇప్పుడు ట్రంప్ బాటలో యూకే కూడా పయనిస్తున్నట్టు అర్థమవుతోంది. తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించి ఉపాధి పొందుతున్న 600 మందికి పైగా వలసదారులను యూకేలో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... యూకేలో అక్రమ వలసలు పెరిగాయని చెప్పారు. చాలా మంది ఇక్కడ అక్రమంగా పనిచేస్తున్నారని తెలిపారు. చట్ట వ్యతిరేక వలసలకు ముగింపు పలుకుతామని చెప్పారు. గత ఏడాది జులైలో బ్రిటన్ లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కీర్ స్టార్మర్ ప్రభుత్వం బోర్డర్ సెక్యూరిటీపై దృష్టి సారించింది. ఈ ఏడాది జనవరిలో ఇమిగ్రేషన్ అధికారులు వందల మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశారు. వీరంతా రెస్టారెంట్లు, బార్లు, కార్ వాషింగ్ కేంద్రాలు, ఇతర స్టోర్లలో పని చేస్తున్నారు. కొన్ని క్రిమినల్ గ్యాంగ్ లు ప్రమాదకర మార్గాల్లో వీరిని యూకేకు తీసుకొచ్చినట్టు అధికారులు తెలిపారు. కొందరు ఇంగ్లీష్ ఛానల్ ను ఈదుకుంటూ దేశంలోకి వచ్చినట్టు తేలిందని చెప్పారు.

## మరో ఐదు రాష్ట్రాలకు అటల్ జల్ పథకం

ఇలా ఈ పథకాన్ని విస్తరించే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బీహార్, పంజాబ్ ఉన్నాయి. దీనికి సంబంధించిన ఓ రిపోర్టును సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు.జలశక్తి మంత్రిత్వ శఋఊఖ పరిధిలోని జల వనరులు, నదీ అభివృద్ధి, గంగానది పునుజ్జీవన శాఖ, ఐదు అదనపు రాష్ట్రాల్లో అమలు చేయడానికి రూ. 8200 కోట్ల వ్యయంతో అటల్ భూజల్ యోజన విస్తరణకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి 'సూత్రప్రాయంగా' ఆమోదం లభించిందని జలవనరులపై స్టాంటింగ్ కమిటీకి తెలియజేసింది.ఈ పథకాన్ని కేంద్ర ప్రాయోజిత పథకం(సిఎస్ఎస్)గా పునర్నిర్మించవచ్చనే షరతుతో తెలియజేసింది.

జర్నలిస్ట్ వార్త

మంగళవారం 11 ఫిబ్రవరి 2025

# 10వ, తరగతి విద్యార్థులకు బుక్స్ పంపిణీ

**- పరీక్షలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి - గ్రామానికి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలి**

**- కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్**



తల్లాడ/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం నూతనకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ, తరగతి విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం బుక్స్ పంపిణీ చేశారు. ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 10వ, తరగతి విద్యార్థినీ విద్యార్థులు మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు సిద్ధంగా ఉండాలన్నారు. కష్టపడి చదువుకుని ఎక్కువ ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎక్కువ మార్కులు సాధించి, జిల్లాలో నూతనకల్ గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టాలని ఆకాంక్షించారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆశయాలను ఆచరించడం విద్యార్థుల బాధ్యత అని గుర్తు చేశారు. ఎడ్యుకేషన్ పరంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల కోసం పాఠశాలలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకునే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో అభివృద్ధి పదంలోకి తీసుకువచ్చే క్రమంలో పనిచేస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులను కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఎలాంటి ఫీజుల సమస్య లేకుండా నాణ్యమైన ఉచిత విద్యను అభ్యసించే విధంగా విద్యార్థుల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరైనా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించే విధంగా విషయాలను కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సుధాకర్, దీవెనల కృష్ణయ్య, పొట్టేటి జనార్ధన్ రెడ్డి, రాయల రాము, బండి బాల శౌరి, రమేష్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నూతనకల్ గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణి ఫైర్ వర్క్స్ షాపును ప్రారంభించిన ఫైర్ ఆఫీసర్

తల్లాడ/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ సమీపంలో ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణి ఫైర్ వర్క్స్ షాపును వైరా ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అమరనేని శ్రీనివాసరావు, వేములపల్లి సాయి మణికంఠ కళ్యాణి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లాడ, వైరా, ఏనుకూరు మండలాల ప్రజల అందుబాటులోకి ఫైర్ వర్క్స్ షాపు తీసుకురావడం అభినందనీయమన్నారు. చుట్టు ప్రక్కల గ్రామీణ ప్రాంతాల ప్రజలు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేములపల్లి నరసింహారావు, సుజాత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంబూరి మోహన్ రావు, వేమిషెట్టి నాగన్న, వేమిశెట్టి వెంకటేశ్వరావు, కృష్ణారావు, చిన్నస్వామి, వెంకటయ్య, దారా శ్రీను, గుంటుపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఎంపీఓగా రాజారావు నూతన బాధ్యతలు



కల్లూరు/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):
కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా రాజారావు సోమవారం నూతన బాధ్యతలు చేపట్టారు. గ్రామ పంచాయతీ అధికారిగా డిప్యూటేషన్ పై ఖమ్మం రూరల్ మండలం రఘునాధపాలెం నుంచి కల్లూరుకి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీఓ రాజారావు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యదర్శుల ద్వారా సమస్యలు పరిష్కారం కానిచో ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను కార్యదర్శుల ద్వారా పూర్తి చేయిస్తానని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. నూతనం ఎంపీఓగా విధులు చేపట్టిన రాజారావుని మండల పరిధిలోని పలువురు అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు అభినందనలు తెలియజేశారు.ం

# ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన క్రీడల ముగింపు

**- గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు**

**- క్రీడాకారులు తమ స్ఫూర్తిని కోల్పోవద్దు**

**- లక్ష్యసాధన కోసం కృషి చేస్తూనే ఉండాలి**

**- వరంగల్ విభాగ సంఘటన కార్యదర్శి కుంట హర్షవర్ధన్**



వర్ధన్నపేట/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): ఏబీవీపీ వరంగల్ జిల్లా వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన క్రీడలు సోమవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ విభాగ సంఘటన కార్యదర్శి కుంట హర్షవర్ధన్ హాజరైనారు. ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్ధన్నపేటలో జనవరి 28, 29, 30 తేదీలలో నిర్వహించిన కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారులందరికి అభినందనలు తెలిపారు. ఇలాగే క్రీడల్లో పాల్గొని క్రీడాకారులు తమ ఉనికిని చాటుకోవాలని సూచించారు. క్రీడల వల్ల శారీరక, మానసిక సమస్యల నుంచి దృఢత్వం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఏ విధంగా చూసినా క్రీడలు ప్రతి వ్యక్తికి అవసరమైనవిగా భావించాలని చెప్పారు. క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తిని కోల్పోకుండా, కృషి పట్టుదలతో ప్రయత్నిస్తూ వారి కలలు సహకారం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్, స్పోర్ట్స్ కన్వీనర్ బెల్లం కార్తీక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్, నగర కార్యదర్శి సన్నీ, కార్యకర్తలు జశ్వంత్, శివమణి, సిద్దు, విద్యార్థులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ లో విద్యుత్ ప్రమాదం

**- అధికారులకు సమాచారమిచ్చిన బ్యాంక్ సిబ్బంది**



వర్ధన్నపేట/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని యూనియన్ బ్యాంక్ లో సోమవారం విద్యుత్ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు చూస్తుండగానే క్షణాల్లో మంటల చెలరేగాయి. ఖాతాదారులను లోపలికి చేరకుండా బ్యాంక్ సిబ్బంది జాగ్రత్తలు పాటించారు. విద్యుత్ ప్రమాదంపై సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. అప్రమత్తం విద్యుత్ సిబ్బంది అప్పటికప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేసి, ప్రమాదం నుంచి తప్పించారు. జరిగిన ప్రమాదంలో భాగంగా ఎలాంటి లావాదేవీలు జరపడానికి వీలు లేదు, వినియోగదారులు సహకరించాలని మేనేజర్ లెనిన్ విజ్ఞప్తి చేశారు.

# కులగణన, ఎస్సీవర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం సహసోపేతం

**- స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సన్నద్ధం కావాలి**





వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా ఊకల్ క్రాస్ ఎస్.ఎస్.గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, గన్నోజు శ్రీనివాస చారి హాజరైనారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సహసోపేతమైన నిర్ణయం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాలు, డివిజన్ లలో కార్యకర్తలు ఇప్పటి నుండే కార్యక్రమాలు మొదలు పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఏడాది పాలనలో అనేక ప్రవేశపెట్టిన సంక్షేమలను గుర్తు చేయడం విధిగా పాటించాలన్నారు. కార్యకర్తల కృషి వల్లే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. కార్యకర్తల కృషితోనే నేడు ప్రజలకు సేవలు అందించే అవకాశం కాంగ్రెస్ పార్టీకి వరించిందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసినా మొక్కవోని ధైర్యం, ఆత్మ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు ఎంతగానో కష్టపడ్డారని కొనియాడారు. పార్టీ కోసం కష్టపడి గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు తప్పకుండా ఎన్నికల్లో ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ప్రజామోదం ఉన్న నేతలనే ఈ ఎన్నికల్లో ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కష్టపడి కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పల కాపాడుతుందని, ప్రతి ఒక్కరికీ పార్టీ సమయాన్ని బట్టి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పనిగట్టుకుని చేసే అబద్ధపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల, డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు, మండల, డివిజన్ గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ నాణ్యతతో నిర్మించాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**





**హనుమకొండ బ్యూరో/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ మోడల్ హౌస్ నిబంధనల మేరకు నాణ్యతతో నిర్మించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, మెటీరియల్ ఏమి వాడుతున్నారు, క్యూరింగ్ ఏవిధంగా చేస్తున్నారు, ఏ బ్రిక్స్ వాడుతున్నారు, తదితర వివరాలపై హౌసింగ్ అధికారి రాజేందర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఉపయోగపడే సిమెంట్ ఇటుకల తయారీని మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. వారి వెంట తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంఈఓ రాంధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

**- ఆహార విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి**

**- భద్రత ప్రమాణాలు పాటించని వారి లైసెన్స్ రద్దు లేయాలి**

**- సంబంధిత అధికారులతో సమీక్షించిన వరంగల్ జిల్లా కలెక్టర్**



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):** వరంగల్జిల్లాలో ఆహార భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తులపై పరీక్షలు నిర్వహించడం, వ్యాపారాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, ఆహార పదార్థాలతో వ్యాపారాలు చేసేవారు నిబంధనలకు లోబడి, ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ, విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని వ్యాపారాలకు లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఆహార భదత నిబంధనల గురించి ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైనవి తయారు చేసి విద్యార్థులకు అందించాలన్నారు. తప్పనిసరిగా ఉపాధ్యాయులు భోజనం చేసి ఆహార నాణ్యతను పరీక్షించాలని చెప్పారు. అంగన్వాడీల్లో, అందించే పౌష్టికాహారం, పాలు, గుడ్లు ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఆహార వ్యాపారం చేసే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఆహార భద్రత ప్రమాణాలను పాటిస్తున్నారో? లేదో తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డీఎస్ డిఓ కిష్టయ్య, జిల్లా పరిశ్రమల అధికారి సాలమాన్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ






ఐనవోలు/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మండల పరిధిలోని సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. నందనం గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా పెసరు వెంకటలక్ష్మీ మృతి చెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. అనంతరం అదే గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన బర్ల యకమ్మా మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ పరామర్శలో ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మాగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సమ్మేట మహేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, పోలేపల్లె బుచ్చిరెడ్డి, రాయపురం సాంబయ్య, బొమ్మినేని రాకేష్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాకార సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి సంపత్ గౌడ్, మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఐటిలో పర్యావరణ సుస్థిరత వర్క్‌షాప్

## - ప్రారంభించిన వరంగల్ జిల్లా కలెక్టర్







వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): పర్యావరణ సుస్థిరత 2025 పై సోమవారం ఎన్ఐటి వరంగల్ లో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్య కార్యదర్శి జి. రవి, ఐఏఎస్, విశిష్ట అతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఐఏఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్, వర్క్‌షాప్ యొక్క ముఖ్య పోషకులు ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి హాజరయ్యారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్, ఎన్ఐటి వరంగల్ లో నిర్వహించడం జరిగింది. తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు స్పాన్సర్‌గా ఎన్ఐటి వరంగల్‌లో మిషన్ లైఫ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన పర్యావరణ సుస్థిరతపై ఒకరోజు వర్క్‌షాప్ జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథి, విశిష్ట అతిథితో పాటు వర్క్‌షాప్ కన్వీనర్లు ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ కోలా, ప్రొఫెసర్ పి. వెంకటేశ్వర్ రావు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈఎస్ 2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ కోలా, వర్క్‌షాప్ నేపథ్యం, లక్ష్యాలను వివరిస్తూ ప్రారంభ వ్యాఖ్యలు చేశారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి హాజరైన వారికి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి పౌరుడి బాధ్యతలను గుర్తు చేశారు. పర్యావరణాన్ని మరింతగా పెంపొందించడానికి ఎన్ఐటి వరంగల్ లో చేపట్టిన వివిధ కార్యక్రమాల వర్క్ షాపు నిర్వహించారు.

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

స్థిరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా హైలైట్ చేశారు. పర్యావరణ స్పృహతో కూడిన జీవనశైలిని స్వీకరించాలని పేర్కొన్నారు.

**ఎన్ఐటి పూర్వ విద్యార్థి జీ. రవి**

ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి జి. రవి, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు యొక్క కార్యాచరణ ప్రణాళిక, వ్యూహాలను వివరిస్తూ, హరిత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించడంలో సమిష్టి బాధ్యత యొక్క ప్రాముఖ్యతను వారు వివరించారు.

ప్రశంసలకు చిహ్నంగా, అతిథులను, డైరెక్టర్‌ను ఎన్ఐటి వరంగల్ తరపున ఈఎస్ 2025 నిర్వాహక కమిటీ తరపున సత్కరించారు. తిరిగి మరోసారి జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు.

# వైద్య సిబ్బంది ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

## - వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు







వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. సోమవారం వరంగల్ బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, టీ హబ్, పైలిటీ కేర్ సెంటర్లలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గూర్చి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, తగు చికిత్సలు అందించాలని సూచించారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. మహిళా ఆరోగ్య క్లినిక్, ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాల కోసమే నిర్మించారని గుర్తు చేశారు. వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్షించి, ప్రజలకు అందించవలసిన సేవల, సిబ్బంది విధుల పట్ల సూచనలు తగు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వారి వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డెమో అనిల్ కుమార్, టీ హబ్ సిబ్బంది



పైలిటీ కేర్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని 4వ, వార్డు భవానికుంట తండా లో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త నూనావత్ దీప్ల నాయక్ అనారోగ్యం కారణంగా ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మృతుని కుటుంబాన్ని సందర్శించారు. మృతుని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వర్ధన్నపేట టౌన్ పరిధి లోని 3వ, వార్డుకి చెందిన ల్యాదల్ల రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్, మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ టౌన్, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీకి బైబై

## - కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు





రాయపర్తి, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగయ్యే ప్రమాదం కనిపిస్తోంది. సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావులు బిఆర్ఎస్ పార్టీకి బైబై చెప్పి, రాజీనామా చేశారు. వారితో పారు అనుచరులను తీసుకుపోయారు. ఈ రకంగా పోల్చి చూస్తే దాదాపుగా ఆ పార్టీకి కష్టకాలం ఎదురెందని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి వెళ్లినవారు హైదారాబాద్ లోని గాంధీ భవన్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరుద్దీన్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారికి పార్టీ ఫ్రెండ్ వాళ్ళు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరులు కొద్ది కొద్దిగా చేజారి పోతున్నారు. సాక్షాత్తు మాజీమంత్రి దయాకర్ రావుకి ప్రధాన అనుచరులుగా బాధ్యతలు నిర్వర్తించిన ప్రముఖ నేతలు ప్రస్తుతం ఆ పార్టీపై ఘాటైన విమర్శలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో అవినీతికి మారుపేరుగా నిలిచిందని ఆరోపించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారు. నమ్మిన నాయకులను వెనుక నుండి దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి పార్టీలో బాధ్యతలు నిర్వర్తిస్తూ నమ్మకంగా ఉంటున్న క్రమంలో ఇలాంటి పరిస్థితి వస్తుందని ఊహించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో ఉన్నవారితో పాటుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరుద్దీన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. అందువల్లే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, వంటి నాయకుల చేరికతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. కొత్త, పాత తేడాలు లేకుండా అందరూ కలిసి కట్టుగా పనిచేసి, పార్టీని మరింత ముందుకు తీసుకపోవలని కోరారు. పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. పాలకుర్తి ప్రజలకు తమ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తు, చిత్తుగా ఓడించి గట్టి దెబ్బతీయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. వారి గెలుపుకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తలతో పాటు కొత్తగా చేరిన వారికి సైతం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని పేర్కొన్నారు. వారి వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఈరెడ్డి నర్సింహా రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పెండ్లి మహేందర్ రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అంతర్గత కుమ్ములాటలతో ప్రభుత్వం కూలి పోతది

## - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



రాయపర్తి/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): నాయకుల అంతర్గత కుమ్ములాటలతో రాబోయే ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలీ పోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్ నిర్వహించిన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అబద్ధాలతోనే కాలం వెల్లదీస్తుందనీ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలువబోతుందని అన్నారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో విఫలమైందని అన్నారు. స్థానిక ఎలక్షన్లు ఉన్నాయని లీడర్ లకు గాళం వేసి జాయినింగ్ చేసుకుంటున్నారని, పోయేది బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసే వ్యక్తులే తప్ప నిఖార్సైన బిఆర్ఎస్ నాయకులు కాదని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు , జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి పల్లా సుందర్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ లు కుందూరు రామచంద్రారెడ్డి,జక్కుల వెంకట్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు











**- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

హనుమకొండ బ్యూరో/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పాఠశాల మైదానం, వంటగది, స్టోర్ రూమ్, మెడికల్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. వాటి వివరాలను అడిగి తెలుసుకుని, వివిధ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సదుపాయాలు, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 10వ, తరగతి విద్యార్థినులతో ఎలా చదువుతున్నారని కలెక్టర్ పలకరించారు. కలెక్టర్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.
అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ 10వ, తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఫలితాల్లో ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో రూ: 7.50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, వారు పరిశీలించినట్లు చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నుండి మంజూరైన నిధులతో విద్యుత్తు, హైమాస్ట్ లైట్లు, తదితర వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ నుండి రూ: 25 లక్షలతో అప్రోచ్ రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు. కేజీబీవీ లోని ల్యాబ్స్, లైబ్రరీ, స్పోర్ట్స్, ఇతర మౌలిక వసతులను పరిశీలించినట్లు చెప్పారు. అదనంగా కావలసిన అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థినిలకు అందిస్తున్న భోజనం బాగుందని పేర్కొన్నారు. పాఠశాలలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లయితే నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి పనులను చేయించనున్నట్లు పేర్కొన్నారు. రెగ్యులర్ గా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వచ్చిన హెల్త్ కార్డులను పరిశీలించి, వైద్య పరీక్షలను నిర్వహించడం తోపాటు మందులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్ పర్సన్ పవిత్ర, తహశీల్దార్ సదానందం, ఎంపీడీఓ అనిల్ కుమార్, ఎంఈఓ రాందన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి మాధవి, కోఆర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో పట్ట పగలే మట్టి మాఫియా



**సత్తుపల్లి/ఫిబ్రవరి10(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండలంలో పట్ట పగలే మట్టి మాఫియా యదేచ్చగా రాత్రి,పగలు అనే తేడా లేకుండా నిత్యం మట్టిని తరలిస్తున్నారు.మట్టి మాఫీయా అక్రమార్కులు సిండికేట్ గా ఏర్పడి మట్టి తరలిస్తున్నావైనం చోటు చేసుకోంది. వివరాల్లోకి వెళ్తే కొమ్మేపల్లి గ్రామం నుండి సత్తుపల్లి పట్టణంలోని వెంచర్లకు భారీగా మట్టిని తరలిస్తూ డబ్బులు దండుకొంటున్నారు. మూడు జేసిబిలు,ఎనిమిది టిప్పర్లు పెట్టి పట్ట పగలే మట్టి దందా జరుగుతుందన్నా స్థానిక అధికారులు ఆ వెట్కపు కన్నెత్తి చుసిన పాపన పోలేదు.మట్టి మాఫీయా అక్రమార్కులను అరికట్టాల్సిన రెవిన్యూ,మైనింగ్ శాఖల అధికారుల సహకారంతోనే అక్రమ తవ్వకాలు జరుపుతున్నట్లు మండల కేంద్రంలో చర్చ సాగుతుంది. ఇటీవల సత్తుపల్లి ప్రాంతంలో స్వల్పంగా భూకంపం రావడానికి ఇటువంటి తవ్వకాలు కూడా ఒక కారణం అని అంటున్నారు మేధావులు. ఈప్పటికైనా జిల్లా యంత్రాంగం అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోరుతున్నారు.

# గీతకార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



రాయపర్తి/ ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):గీతకార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పులి సోమయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రంలో కల్లుగీత కార్మికసంఘం ఆద్వర్యంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమ%శీ%లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న మన గీత కార్మికుల రాతలు మారడంలేదని గీతకార్మికులపై ఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన చిన్నచూపే చూస్తున్నదని అన్నారు.కేజీకేఎస్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమీక్షలో మండల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందనీ అన్నారు.ఇకపై మన గౌడ కులస్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండ చూసుకునేందుకు మండల కమిటీ అందుబాటులో ఉంటుందని అన్నారు. అనంతరం గీత కార్మికులకు సేఫ్టీ మోకులు,అర్హులైన వారికి పెన్షన్, వృత్తి రీత్యా మోటార్ సైకిల్ లను ప్రభుత్వం వెంటనే అందివ్వాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పులి సోమయ్య గౌడ్ ,గౌరవ అధ్యక్షులు తెరాల సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి పెదగొని సంపత్ గౌడ్, ఉపాధ్యక్షులు నాలం రవి గౌడ్ ,సోషల్ మీడియా మండల అధ్యక్షుడు పంతంగి వేణుగౌడ్ ,మండల సుధాకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి



రాయపర్తి/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు గూడెల్లి వెంకన్న ఆదివారం గుండె పోటు మరణించగా సోమవారం వారి పార్థివా దేహానికి మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన విశ్వశాంతి విద్యార్థి

**- అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు**




సత్తుపల్లి /ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో స్థానిక విశ్వశాంతి విద్యాలయం కు చెందిన 6వ, తరగతి విద్యార్థి బోర్రా మన్విత్ కటా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. సోమవారం విశ్వశాంతి పాఠశాల ఉపాధ్యాయులు విజేత మన్విత్ ను అభినందించారు. ఈనెల 2వ, తేదీన ఖమ్మంలో జరిగిన కరాటే పోటీలో మన్విత్ సిల్వర్ మెడల్ సాధించాడు. స్థానిక లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ నిర్వాహకులు వి. పిచ్చయ్య వద్ద మన్విత్ శిక్షణ పొందుతున్నాడు. కరాటే మాస్టర్ పిచ్చయ్యకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కరాటేలో అతి చిన్న వయసులోనే ( 2వ, తరగతి) విద్యార్థి మన్విత్ బ్లాక్ బెల్ట్ సాధించడం, కరాటేలో ఇప్పటి వరకు 25 వరకు గోల్డ్, సిల్వర్, మెడల్స్ సాధించటం విశేషం. మెడల్స్ సాధించిన విద్యార్థిని ఉపాధ్యాయులతో పాటు స్థానికులు సైతం అభినందిస్తున్నారు. ఇలాగే పోటీల్లో పాల్గొని విద్యార్థి మన్విత్ మరెన్నో విజయాలను సాధించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి

**- హాస్టల్లో నిద్ర చేసిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**







హనుమకొండ బ్యూరో/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాల హాస్టల్లో రాత్రి బస చేసి నిద్రించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల, కళాశాలలోని వంటగది, టాయిలెట్స్, తరగతి గదులు, విద్యార్థుల వసతి గదులు పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని హాస్టల్లో విద్యార్థులతో అదనపు కలెక్టర్ భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అనే వివరాలపై విద్యార్థులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారి వెంట పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ అజయ్ కుమార్, నాయబ్ తహసిల్దార్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.

# భద్రకాళి చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- బండ్ అభివృద్ధి పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి**

**- జూమ్ మీటింగ్ ద్వారా మంత్రిని కోరిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ బ్యూరో/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): వరంగల్ భద్రకాళి చెరువు పునరుద్ధరణ, బాండ్ అభివృద్ధి పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సోమవారం జూమ్ మీటింగ్ ద్వారా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి చెరువు పుటికతీత పనులు, బండ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురాకపోతే చెరువులో ఒక్క చుక్క నీరు లేకుండా పోతుందని అన్నారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంత్రికి వివరించారు. ఈ జూమ్ మీటింగ్ లో వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ మురళిధర్, 2 జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి వివరించిన ప్రకారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలత వ్యక్తం చేశారని వారు తెలిపారు.

# డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను పరిశీలన

**- హెలికాప్టర్ ద్వారా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో భూసర్వే**

**- కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ నుండి కొనసాగుతున్న సర్వే**

**- సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): హెలికాప్టర్ ద్వారా నిర్వహిస్తున్న డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఖాజీపేటలోని సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సర్వే నిర్వహణ తీరును సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ ద్వారా నక్ష పథకంలో ప్రణాళికలు లేని పట్టణాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి, సర్వే నిర్వహించడం కొనసాగిస్తున్నారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేశారు. ఇందుకు సంబంధించి ఏరియల్ ఫోటోగ్రఫీ టెక్నాలజీ (2-డి)ను వినియోగిస్తూ సర్వే కొనసాగించడం జరుగుతుంది. దీనివల్ల పట్టణ (అర్బన్) ప్రాంతాలలో ఉన్న నిర్మాణాలను, చెరువులు, కాల్వలు, రోడ్లు, హై టెన్షన్ విద్యుత్ వైర్లు నమోదు (క్యాప్చర్) చేసి ఆ ఆకాంక్షలు, రేఖాంశాలను నమోదు జరుగుతుంది. దీని వల్ల భూమికి సంబంధించిన నిజమైన యజమానులు ఎవరో గుర్తించడం సులభమవుతుందని టైటిల్ యజమానులు (హక్కుదారులు) ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ తీరును గుర్తించవచ్చన్నారు. మున్సిపాలిటీల్లో ప్రాథమిక సమాచార సేకరణ లక్ష్యం (థీమ్)గా కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ నుండి ఈ సర్వే కొనసాగుతుంది. వర్ధన్నపేట మున్సిపాలిటీ మొత్తం ఏరియా 41 కి.మీ ఉందని గుర్తించారు. నేటి (మంగళవారం) లోగా సర్వే పూర్తి చేయడం జరుగుతుంది. వారం రోజుల తర్వాత వీటికి సంబంధించిన చిత్రాలను (ఇమేజెస్) అందజేసి, తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాచరణ సిద్ధం చేసి, అమలుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం హెలికాప్టర్ లో అమర్చిన సర్వే సంబంధిత పరికరాలు, వాటి పనితీరును గురించి కలెక్టర్ సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.